కర్నూలు । నంద్యాల
వార్త
25 ఆగస్టు 2025 సోమవారం పేజీలు 4

## భక్తుల రద్దితో.. శ్రీశైలక్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు24ప్రబాతవార్త**

అష్టధశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లంగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని పోటేత్తిపోయాయి.భక్తులతో శ్రీగిరి క్షేత్రమంతా జనసందోహంతో నిండుకుంది.భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమం లోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది.ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు.ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు.మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అ సౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్య నిర్వహాణాధికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.

## మట్టి వినాయకుని విగ్రహాలే పూజిద్దాం..

**: రాష్ట్ర మంత్రి టి.జి భరత్..మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన మంత్రి**

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 24 ప్రభాతవార్త :**

మట్టి వినాయకుని విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రజలను కోరారు. కర్నూలు నగరంలోని వెంకటేష్ థియేటర్ ప్రక్కనున్న పాత గోశాల వద్ద గాయత్రి గోసేవ సమితి ఆధ్వర్యంలో వేముల రమేష్ ఉచితంగా మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో పాటు పాతబస్టాండులో వాసవీ ఏజెన్సీస్ యజమాని శేషఫణి మట్టి వినాయకుని విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి టి.జి భరత్ పాల్గొని ప్రజలకు విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కర్నూల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయన్నారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలు పూజిస్తే పర్యావరణానికి హాని కలగకుండా ఉంటుందన్నారు. తమ టీజీవీ సంస్థల తరఫున కర్నూలు నగరంలో మట్టి వినాయకుని విగ్రహాలే పూజించేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కుల, మతాలకు అతీతంగా కర్నూల్లో అన్ని పండుగలు ప్రజలందరూ సంతోషంగా జరుపుకుంటున్నట్లు ఆయన చెప్పారు.



# 10 గేట్లతో కొనసాగుతున్న.. నీటివిడుదల..!



**శ్రీశైలంప్రాజేక్టు,ఆగస్టు24, ప్రభాతావార్త :**

శ్రీశైలం జలశయం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లతో నీటి విడుదల కొనసాగుతుంది.గంగమ్మ పరవళ్లు త్రోక్కుతుంది.జలశయం గేట్ల నుండి ఎగిసిపడుతూ బిరబిరా తిరుగుతూ ముందు కు దూసుకుపోతుంది.సాగిపోతూ కృష్ణమ్మ తన వంపుసోంపులతో పర్యాటకులను పలకరిస్తుంది.రివ్వున ఎగిసిపడుతున్న సుందర దృష్యంను యాత్రికులు తిలకిస్తు సందడి చెస్తున్నారు.అత్యదిక క్యూసెక్కుల బారిగా వరద నీరు సాగర్‌కు సాగిపోతుంది. శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసెక్కుల నీరు వచ్చిచేరడంతో జలశయం ఇంజనీర్లు నీటిని ఎప్పటికప్పుడు సాగనంపుతున్నారు.కేవలం గరిష్టస్థాయి నీటినిల్వలు మాత్రమే నిల్వ ఉంచుకుంటూ అదనపు నీటిని దిగువకు తరలిస్తున్నారు.ఈక్రమంలోనే శ్రీశైలం కుడి, ఎడమగట్టు రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి ముమ్మరంగా చేయడం జరుగుతుంది. గడచిన ఇరవై నాలుగు గంటల్లో కుడిగట్టు విధ్యుత్ కేంద్రంలో 13.180 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరిగింది.అదే విదంగా ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో 16.240 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని చేయడం జరిగింది.నీలం సాగర్ డ్యాంలో కృష్ణమ్మ ఉప్పొంగుతుంది.బారిగా వరద నీటితో జలకళను సంతరించుకుంది. శ్రీశైలం రిజర్వయర్‌కు వరద నీటి ఉధృతి పెరగడంతో జలశయం 10 రెడియల్ క్రస్ట్‌గేట్ల స్పిల్‌వే గుండా 3,80,380 క్యూసెక్కుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది.ఓకోక్క క్రస్ట్‌గేటును 16 అడుగుల ఎత్తుమేరకు తేరచి నీటిని విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా కుడిగట్టు జలవిధ్యుత్ కే ంద్రం నుండి విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 26,396 క్యూసెక్కుల నీరు,ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రం నుండి 35,315 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.జూరాల నుండి సాగివచ్చిన గంగమ్మ డ్యాంలో తోనికిసులాడుతుంది.ఎగువన ఉన్నా జూరాల స్పిల్‌వే ద్వారా 3,53,573 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 17,874,హంద్రి నుండి 250 క్యూసెక్కుల నీరు,మొత్తం 4,65,420 క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.ఈక్రమంలొనే శ్రీశైలం రిజర్వయర్ నీటిమట్టం ఆదివారం సాయంత్రం 6గంటల సమయానికి 881.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 195.6605 టియంసిలుగా నమొదు అయింది.

## డిఎస్సీ నియామక ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

**– ఎస్ శ్యామ్యూల్ పాల్**

**కర్నూలు విద్య, ఆగస్టు 24, ప్రభాతవార్తః**

జిల్లా వ్యాప్తంగా డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు 2600 మంది ఉన్నారని నియామక ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా విద్యాధికారి ఎస్ శ్యామ్యూల్ పాల్ అన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలోని డిఎస్సీ ధృవీకరణ పత్రాల కేంద్రాన్ని పరిశీలించి ఆయన విలేఖరులతో మాట్లాడారు. డిఎస్సీ నియామక ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు సంబంధించి 54 బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇందుకోసం 250 మంది ఉపాధ్యాయు లను డిప్యూటేషన్‌పై నియమించామన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన నిమిత్తం వచ్చే ఏ అభ్యర్థి ఇబ్బందులు పడకుండా హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ధృవీకరణ పత్రాల పరిశీలనకు జిల్లాలో మూడు కేంద్రాలను ఎంపిక చేశామని రాఘవేంద్ర బిఎడ్ కళాశాల, శ్రీనివాస బిఎడ్ కళాశాల, రాయలసీమ విశ్వవిద్యాలయం ఈ మూడు కేంద్రాల్లో సోమవారం ఉదయం 9 గంటల నుండి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభం అవుతుందన్నారు. అభ్యర్థులకు రూట్ మ్యాప్ ఏ సబ్జెక్టు అభ్యర్థులు ఎక్కడికి వెళ్లాలని ఏ కేంద్రాల్లో పరిశీలనకు తమ ధృవపత్రాలు సమర్పించాలనే వివరాలు వారి చరవాణికి ఇప్పటికే సందేశం పంపడం జరిగిందన్నారు. సకాలంలో వచ్చి విద్యాశాఖ సూచించిన అన్ని ధృవపత్రాలు గజిటెడ్ ఆఫీసర్ సంతకంతో మూడు సెట్లు సమర్పించాలన్నారు. డిఈవో పాటు మండల విద్యాధికారులు బోరెలి నాగరాజు, శ్రీధర్ బాబు, సిబ్బంది ఉన్నారు.



## అన్నా..చంద్రన్నా.. ఉల్లికి.. గిట్టుబాటు ధరలు కల్పించండి

- ఎగుమతి చేసి అన్నదాతను ఆదుకోవాలి
- పంట పండినా.. ధరల్లేక ఆరుబయటే..
- కన్నీళ్లు పెట్టిస్తున్న ఉల్లి ధరలు







**కోడుమూరు, ఆగష్టు 24, ప్రభాతవార్త ః**

అన్నా.. చంద్రన్నా.. ఉల్లి పంటలకు కొండంతగా పెట్టుబడులు పెట్టాం .. దిగుబడులు సాధించాం.. కానీ మార్కెట్‌లో గోరంతగా కూడా ధరల్లేవని దీంతో తాము ఆరుగాలం కష్టించి పండించిన దిగుబడులను ఆరుబయట పారేసుకుంటున్నామని తాము కష్టించి పండించిన పంటలకు ధరలు కల్పించాలని ఉల్లి రైతులంతా కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అర్థిస్తున్నారు. ఎన్నో ఆశలతో పండించిన ఉల్లి పంటలకు ఆశించిన మేరకు ధరల్లేక పోవడంతో పెట్టిన పెట్టుబడులు రాక పోయినా కనీసం ఆ పంటలను మార్కెట్లలోకి తీసుకు వెళ్లేందుకు పెట్టిన ఖర్చులు కూడా రావడం లేదన్న వారి గోడును చూస్తే పలువురిని కలిచివేస్తుంది. తాము ఈ పంటలకు పెట్టిన బడులే గాక ఆ పంటను కోతలు కోసి వాటిని ఇంటికి తెచ్చుకునేందుకు కూడా .. ఎంతో ఖర్చు చేసుకున్నాం కానీ తమ పంటలను కొనేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదని ఉల్లి రైతులంతా గగ్గోలు పెడుతున్నారు. తాము పండించిన పంటలకు కనీసం క్వింటాళ్లకు రూ.500లకు ఇవ్వండని వ్యాపారుల కాళ్లవేల పడి అర్థించినా ఉల్లిని కొనేందుకు ముందుకు రావడం లేదని వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ప్రతి ఏటా ఇదే మాదిరిగానే ధరలు పడిపోతే రాబోయే రోజుల్లో ఉల్లిని సాగు చేసుకోవడానికి జంకే పరిస్థితులు ఉన్నాయి. గత నాలుగేళ్ల నుంచి ఉల్లి పంటలపైనే ఆధారపడి వ్యవసాయం సాగిస్తున్న రైతులకు ఈ ఏడాది కూడా ఆశించిన ధరల్లేక పోవడంతో ఉల్లి రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది.

**వరి.. పత్తి పంటల్లాగే ఉల్లికి కూడా.. గిట్టుబాటు ధరలు కల్పించాలి ః**

వరి,పత్తి పంటలకిచ్చే గిట్టుబాటు ధరలతో పాటు ఉల్లి పంటల కూడా గిట్టుబాటు ధరలు కల్పించాలని ఉల్లి రైతులు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు. ఏటా ఉల్లి పంటలను పండిస్తూ వస్తున్నాం కానీ గత నాల్గేళ్లుగా ధరల్లేక ఏటా నష్టాల పాలవుతున్నామని కోడుమూరు మండలం వర్కూరు గ్రామ రైతులు చంద్రన్న,తలారి గోపాల్, రంగన్న, ధనుంజయ్య, లక్ష్మీదేవి,రాముడుల గోడులపై కన్నీటిని పెట్టిస్తున్నాయి. బావులు,బోర్ల కింద ఏటా ఉల్లి పంటలనే సాగు చేసుకుంటున్నాం.. ఈ పంటలకు భారీగా పెట్టుబడులు పెట్టుతున్నాం.. కానీ ఆశించిన ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేడు ఆ పంటలకు మార్కెట్లలో ధరల్లేకపోవడంతో పండించిన పంటలను ఆరుబయట పారుసుకుంటున్నామని వారి దీనావస్థను వ్యక్త పర్చడం శోచనీయం.

**ఉల్లి దిగుబడులకు ఎగుమతి చేసి ఆదుకోండి ః** ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు నేడు మార్కెట్‌లో ధరల్లేక అల్లాడి పోయే ఉల్లి రైతులను ఆదుకునేందుకు తక్షణమే కూటమి ప్రభుత్వం తమ దిగుబడులను ఎగుమతి చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏటా పండిస్తున్న ఉల్లి పంటల వల్ల తామంతా చితికి పోయ్యామని, ఇప్పటికైనా ఉల్లి రైతుల గోడుపై స్పందించి ఆదుకోవాలన్నారు.

## ఫిట్ ఇండియా.. సండేస్ ఆన్ సైకిల్..!

**: జెండా ఊపి ప్రారంభించిన ... అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా**





**కర్నూలు ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రతి ఒక్కరూ వ్యాయమాలు చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాలతో ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమం నిర్వహించిన పోలీసు అధికారులు. ప్రతి ఆదివారం పోలీసులు , ప్రజలు సైక్లింగ్‌ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం , ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారి ఆదేశాల మేరకు ఈరోజు కర్నూలు నగరంలోని కొండారెడ్డి బురుజు వద్ద"సండే ఆన్ సైకిల్" కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్బంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ ఆగష్టు 24 నుండి ప్రతి ఆదివారం పోలీసులు , ప్రజలు సైక్లింగ్ లో పాల్గొనే విధంగా చేయడమే ఈ కార్యక్రమమన్నారు. వాహన కాలుష్యాన్ని తగ్గించడం పర్యావరణ స్థిరత్వానికి దోహదపడటం ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలని, అది వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబానికి మేలు చేస్తుందన్నారు. ఆధునిక జీవనశైలిలో ద్విచక్ర వాహనాలు, కార్లలో ప్రయాణించడం ఒక అలవాటుగా మారిందన్నారు. సైక్లింగ్ ద్వారా పర్యావరణానికి హాని కలగదన్నారు. వ్యాయమాల ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయం గేట్ ముందు ( కొండారెడ్డి బురుజు) నుండి ప్రారంభమై ఓల్డ్ కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్ మీదుగా రాజ్ విహార్ కు , అక్కడి నుండి తిరిగి జిల్లా పోలీసు కార్యాలయం కు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలతో పాటు ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, కర్నూలు రెండవ పట్టణ సిఐ నాగరాజా రావు, ఆర్ ఐలు నారాయణ, సోమశేఖర్ నాయక్ , ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది, యువ విద్యార్థులు పాల్గొన్నారు.




## నేడు మార్కెట్‌యార్డులో.. సింగిల్ విండో, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకరణ

- : ముఖ్య అతిధుగా హాజరవుతున్న ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి
- : అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రైతన్నలకు పెద్దపీఠ
- : వరుసగా 3వసారి రేగడగూడురు గ్రామానికి వరించిన మార్కెట్‌యార్డు చైర్మన్ పీఠం
- : నూతనంగా ఎంపికైన కమిటీల అధ్యక్షులు, డైరెక్టరులతో ప్రమాణస్వీకరానికి రంగం సిద్దం








**ఆత్మకూరు, ఆగష్టు24, ప్రభాతవార్త:**

రాజకీయంలో వెన్నంటిగా నడిచి నేడు నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచి వెన్నంటిగా నడిచిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకోని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో మార్కెట్‌యార్డు చైర్మన్‌గా వెలుగోడు మండలం రేగడగూడురు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు వంగాల కృష్ణారెడ్డికి చైర్మన్ పీఠంవరించింది. వరుసుగా 3వ సారి రేగడ గూడురు గ్రామానికి మారె ్కట్‌యార్డు చైర్మన్ పీఠం దక్కింది. మైనార్టీలలో బుడ్డా కుటుంబంతో కలసి రాజకీయం చేసి ఎంఎల్‌ఏ గెలుపుకు కృషి చేసి పార్టీలో తనదైన శైలిలో రాజకీయాలు కొనసాగించినఆత్మకూరు షాబుద్దిన్‌కు సింగిల్ విండో చైర్మన్‌గా ఆత్మకూరు వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా నేడు ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడి ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన చైర్మన్‌లు, డైరెక్టర్లు, ప్రమాణ స్వీకారం చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్దం చేసుకున్నారు. నేడు ఆత్మకూరు పట్టణంలో జరగబోయో ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ రైతన్నల అభివృద్ధి, సంక్షేమంపై నియోజకవర్గ స్థాయిలో పెద్దఎత్తున్న కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీశైలం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి హాజరవుతు న్నారు. రైతులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున్న తరలి వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేసే విదంగా ముందుకు వెళ్తున్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**– అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1100**

**నంద్యాల టెక్కె, 24 ఆగస్టు, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. 25వ తేది సోమవారం ఉదయం 9.30గంటల నుండి నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో అర్జీదారుల నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చని దరఖాస్తు పరిష్కారం కాకున్నా, ఏదశలో ఉందన్న సమాచారాన్ని ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చని లేదా 1100 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.






# చివరి ప్రయత్నంలో సక్సెస్ ..!

: పట్టు వదలని విక్రమార్కుడులా డీఎస్సీ లతో కుస్తీ 22 ఏళ్ల తర్వాత టీచర్ పోస్ట్ సాధించిన శివప్రసాద్

పెద్దకడబూరు, ఆగస్ట్ 24, ప్రభాతవార్త :
ఎలాగైనా ప్రభుత్వం ఉద్యోగం సాధించాలని పట్టుదల కసి పోరాట పట్టిమతో ఎట్టకేలకు చివరి ప్రయత్నంలో సక్సెస్ అయి 22 ఏళ్ల తర్వాత ప్రభుత్వ ఉద్యోగం (టీచర్ )పోస్టు సాధించాడు ఇష్టపడి ప్రయత్నం చేస్తే సాధించలేనిది ఏది లేదని మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన మఠం శివప్రసాద్ చాటి చెప్పాడు చివరి ప్రయత్నంలో ఉద్యోగం సాధించి అందరిని ఆశ్చర్యపరిచాడు శివప్రసాద్ ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టు కోసం 2003లో మొదటి డిఎస్సి రాశాడు అక్కడి నుండి పలుమార్లు ఉద్యోగానికి ప్రయత్నం చేసిన ఒకటి రెండు మార్కులతో ఉద్యోగం సాధించలేక పోయారు ఏమి చేయాలో తెలియక మరోసారి పరీక్షాలకు సిద్ధమయ్యాడు అర్హత వయసు కూడా ఈసారికి ఒక్కటే అవకాశం ఉండడంతో ఎలాగైనా ఈసారి ఉద్యోగం సాధించాలని పట్టుదలతో 2025లో నిర్వహించిన డీఎస్సీకి సిద్ధమై పరీక్షలు రాశాడు దీంతో 83.43 మార్కులతో ఉపాధ్యాయ ఎస్జీటీ పోస్టుకు అర్హత సాధించారు దీంతో తన లక్ష్యం నెరవేరిందని శివ ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు గత 20 ఏళ్లగా అనేక ప్రవేటు ఉద్యోగాలు చేస్తూ మరోపక్క డిఎస్సి కి ప్రిపేర్ అయ్యానని తనకు ఉపాధ్యాయ పోస్ట్ పై ఉన్న మక్కువ లక్ష్యం వైపు తీసుకెళ్లింది అన్నారు తన మిత్రులు పదేళ్ల క్రిందమే ఉద్యోగాలు సాధించిన తాను ఏమాత్రం బాధపడకుండా వెనకడుగు వేయకుండా ప్రయత్నం చేస్తూనే ఉన్నానని చివరి ప్రయత్నంలో తాను ఉద్యోగం సాధించానన్నారు శివప్రసాద్ ఉద్యోగం సాధించడం పట్ల తోటి మిత్రులు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు అలాగే మండల కేంద్రంలో దాదాపు 8 నుండి 10 మంది దాకా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంది



# అధిక వర్షాల వలన నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

: ఎకరాకు రూ.30వేలు రైతు సంఘం డిమాండ్

ఆత్మకూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త :



ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన నష్ట పోయిన పంటలకు ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి రణధీర్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్, రైతు సంఘం మండల అధ్యక్షులు మాబాషలు అన్నారు. ఆదివారం వరదల వల్ల నష్టపోయిన పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవైపు కల్తీ విత్తనాలు మరోవైపు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రాక మరోవైపు యురియా కొరత దీనికి తోడు అధిక వర్షం, అడవి పందులు దాడి చేయడంతో రైతాంగ నోడికాడికి వచ్చిన పంటలు నాశనం అవడంతో చేసిన అప్పులకు వడ్డీలు పెరిగి ఆత్మహత్యలు శరణ్యం అన్న చందంగా రైతాంగం జీవిస్తున్నారు. అధికారులు నష్టపోయిన పంటలను పరిశీలించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి వరదల వలన నష్టపోయిన పంటలకు నష్టపరిహారం రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామ్ నాయక్, నాగేశ్వరరావు, సురేంద్ర, శ్రీను, పంట పొలాల రైతులు మారుబోతుల విజయ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, వంగాల బాస్కర్‌రెడ్డి, విజయ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేరా ఇంట విషాదం

కోవెలకుంట్ల, ఆగస్టు 24, ప్రభాతవార్తః



కోవెలకుంట్ల పట్టణానికి ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ పేరా శ్రీదర్‌రెడ్డి సోదరుడు పేరా ప్రసాద్‌రెడ్డి (40) గుండెపోటుతో హఠాత్తుమరణం చెందారు. దాంతో పేరా కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. దీంతో పలువురు ఆయన బౌతికకాయాన్ని సందర్శించి నివాళ్లు అర్పించారు. రాష్ట్ర బిసీ సంఘం ఉపాధ్యక్షులు వడ్డె సుబ్బరాయుడు, మానవహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు కరీం బాషా, బిజెపి జిల్లా నాయకులు అప్పపోగు వెంకటసుబ్బయ్య, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్, అల్వకొండ ఎసీ్స బాబు, ప్రముఖ సీనిజర్నలిస్టు టివి-9 జవహర్, ఎస్టీ సంఘం నాయకులు సుర సుర మురళీ, దాసరి సంఘం నాయకులు, నరసింహులు పలుప్రజాసంఘాల నాయకులు పాల్గొని ఆయన బౌతికకాయానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలిపారు.

# నేషనల్ మజ్దూర్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

బనగానపల్లె, ఆగస్టు 24, ప్రభాతవార్తః




బనగానపల్లె పట్టణంలో ఆర్టీసీ ఉద్యోగుల నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ తరుపున ఆదివారం స్థానిక మర్చంట్ భవనం నందు నేషనల్ మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎం సుదర్శనం అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి మద్దిలేటి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై భద్రావతి,జోనల్ కార్యదర్శి ఎం చెన్నారెడ్డి జిల్లా చైర్మన్ కోటీశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శి కె శివరాం, జిల్లా ముఖ్య ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డిలు హాజరయ్యారు. ఈసమావేశం నందు బనగానపల్లె డిపో నూతన కమిటీని ఎన్నుకున్నారు. డీపో చీఫ్ అడ్వయిజర్‌గా మద్దయ్య, డిపో అధ్యక్షులుగా జంబులయ్య, డిపో కార్యదర్శిగా సి శ్రీనివాసులు, గ్యారేజి కార్యదర్శిగా దేవేందర్‌రెడ్డి, గ్యారేజ్ అధ్యక్షులుగా గఫూర్‌ను మిగిలిన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలి

- విద్యుత్‌శాఖ ఏఈ నరసన్న

కౌతాళం, ఆగస్టు24, ప్రభాతవార్త;



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లోని ప్రజలు, మండపాల నిర్వాహకులు, గణేష్ మండలి కమిటీ సభ్యులకు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ ఏఈ నరసన్న సూచించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు వాహనాల్లో తరలించే సమయంలోనూ, కూర్చోబెట్టే సమయంలోనూ విద్యుత్ స్తంభాలు, తీగలను గమనించాలన్నారు. విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా వినాయక విగ్రహాలను కూర్చోబెట్టాలన్నారు. నిమజ్జనం రోజున వినాయక విగ్రహాలను వాహనాల్లో తరలించే సమయాల్లో కూడా విద్యుత్ స్తంభాలు, తీగలు ఎంత ఎత్తులో ఉన్నాయో పరిశీలించుకోవాలన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, వారి సలహా తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

# క్షుద్ర పూజలు చేసిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి !

: జాలవాడి టిడిపి నేత ముక్కన్న

పెద్దకడబూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త :



తన కుటుంబ సభ్యులను టార్గెట్ చేసుకొని తమ గ్రామములో తమ సామాజిక వర్గానికి చెందిన కొంతమంది తమ కుటుంబ సభ్యులు భయబ్రాంతులకు గురి అయ్యేలా వరుసగా తమ కుటుంబంపై పై క్షుద్ర పూజలు చేస్తున్న వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని జాలవాడి టిడిపి నాయకులు బోయ ముక్కన్న అన్నారు ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులపై క్షుద్ర పూజల చేసి తమను ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు గతంలో ఒకసారి తన ఇంటి ముందే క్షుద్ర పూజలు చేశారని మరి మొన్న తన పత్తి పొలంలో క్షుద్ర పూజలు చేయడం సిగ్గుచేటు అన్నారు ఏదైనా ఉంటే ధైర్యంగా తనను ఎదురుకోవాలని ఇలాంటి పనికిరాని పనులు చేయకూడదన్నారు క్షుద్ర పూజలపై ఇప్పటికే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్సై , పోలీసులు తమ గ్రామం పై దృష్టి పెట్టి క్షుద్ర పూజలు చేసే ముఠాను పట్టుకొని అరెస్ట్ చేయాలని కోరారు ఇలాగే వదిలేస్తే మరి కొంతమందిపై క్షుద్ర పూజలు చేసి ప్రజలను ఇబ్బంది పెట్టే అవకాశం ఉందన్నారు

# చిన్నారుల ఫ్యాషన్ డ్రెస్ పోటీలు ఘనంగా

కర్నూలు విద్య, ఆగస్టు 24, ప్రభాతవార్తః



స్థానిక గాయత్రి ఎస్టేట్ నారాయణ పాఠశాలలో కిడ్జ్ విభాగం విద్యార్థులక ఫ్యాషన్ డ్రెస్ పోటీలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల ప్రిన్సిపాల్ నీజేంద్ర మాట్లాడుతూ చిన్నారుల్లో సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఫ్యాషన్ షోలు విద్యార్థుల సృజనాత్మకతగా వ్యక్తిత్వం ప్రత్యేక శైలిని వెలుగులోకి తీసుకువస్తాయని ఆయన అన్నారు. పిపి-1 పిపి-2 విభాగాల చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకులు, సైనికులు సాంప్రదాయ వేషధారణలో మెరిసిన ప్రేక్షకులను అలరించారు. చిన్నారుల వినూత్న వేషధారణలు అందరిని అకట్టుకున్నాయి. ఈసందర ్భంగా న్యాయనిర్ణేతగా వ్యవహారించిన ఈకిడ్జ్ వైస్ ప్రిన్సిపాల్ ఏ స్వాతి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులతో సన్మానించారు. ఈకార్యక్రమంలో హైస్కూల్ డీన్ శివయ్య, వైస్ ప్రిన్సిపాల్ శిరిష, ఏవో ఉశేన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ విజేతలకు అభినందనలు

: పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు రాంపక్కి రెడ్డి, కార్యదర్శి చాంద్‌బాష

ఆత్మకూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త :



మెగా డిఎస్సీ 2025లో విజయం సాధించిన విజేతలకు పిఆర్‌టియు నంద్యాల జిల్లా అధ్యక్షుడు వై.రాంపక్కి రెడ్డి, ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్‌బాషలు అభినందనలు తెలిపారు. పుష్కరిణి (91మార్కులు) 10వ ర్యాంకు, వెంకటేశ్వరమ్మ 14వ ర్యాంకు, గౌసియా 31వ ర్యాంకు, 3 ఉద్యోగాలు సాంధించిన రోజా, 2 ఉదో ్యగాలు సాధించిన సతీష్, సఫియ, నాగజ్యోతిలకు అభినందనలు తెలుపుతూ సత్కరించారు. వీరికి పిఆర్‌టియు సంఘంలో ఆహ్వానిస్తూ పిఆర్‌టియు ప్రాథమిక సభ్యత్వం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృతి పవిత్రమైనదిగా, బావి తరాలకు ఆదర్శ పౌరులను తీర్చిదిద్దడానికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజశేఖర్‌రెడ్డి, సయ్యద్ ఇబ్రహీం, నూర్ మహ్మద్, జిలా అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ప్రదీఫ్ కుమార్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ర్యాలీని జయప్రదం చేయాలి

- జేఏసీ కన్వీనర్ బీరువాల బాషా

ఆళ్లగడ్డ, ఆగస్టు 24, ప్రభాతవార్త ః



ప్రభుత్వం తీసుకువచ్చిన స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఈనెల 26న మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలో భారీ నిర్వహిస్తున్నా ్నమని ఈ ర్యాలీకి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీర్ బీరువాల బాషా పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక జేఏసి కార్యాలయంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు పుర ప్రముఖులతో స్మార్ట్ మీటర్లపై చర్చ సమావేశం నిర్వహించారు. అనంతరం ర్యాలీకి సంబంధించిన కరపత్రాలు అవిష్కరించారు. ఈకార్యక్రమంలో మాలల సంక్షేమం అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పెన్నెం సుధాకర్, హక్కుల సంఘం నాయకులు గౌస్, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయకచవితి వేడుకలు జరుపుకోవాలి

- హెల్పింగ్‌హ్యాండ్స్

వెల్దుర్తి, ఆగస్టు 24, ప్రభాతవార్త :



వినాయకచవితి వేడుకలను యువత చిందులతో కాకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పాండురంగస్వామి పరివార్,హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్య క్షులు వి.యం.హరిసింహ నాయుడు అన్నారు. పవిత్ర గ్రంథాలు, పురాణాలలో సైతం గణపతి దేవుడంటేనే క్రమశిక్షణకు, నియమనిష్ఠలకు, జన్మనిచ్చిన తల్లితండ్రులను అప్యాయంగా ప్రేమా అభిమానాలతో గౌరవించడం అని వారు అన్నారు. ఆదివారం హరిసింహనాయుడు మాట్లాడుతూ హిందూ సంప్రదాయాల ప్రకారం వినాయకమండపాలు ఏర్పాటుచేసుకొని వినాయక విగ్రహాలను కూర్చోబెట్టాలన్నారు. చిన్నారులను మొదలుకొని, యువత, వృద్దుల దాకా గణనాథులకు పూజా కార్యక్రమాలు నిర్వహించి,భజనలు చేయడం, భక్తులకు, నిరుపేదలకు అన్నదానం,ప్రసాదాలు అందించడం చేయాలన్నారు. యువత మద్యం మత్తులో అసభ్యకరంగా దుస్తులు, వేషాధారణతో నృత్యం చేసుకుంటూ వారి కుటుంబసభ్యుల పరువు తీయకుండా, మహిళలను ఇబ్బందులకు గురిచేయకుండా భక్తిభావంతో భక్తిగీతాలను ఆలపిస్తూ,భజన చేస్తూ వినాయక నిమజ్జనం చేయాలని వారు కోరారు. మహాగణపతిని అందరు భక్తిశ్రద్ధలతో పూజించి స్వామి వారి కృపకటాక్షాలకు పాత్రులు కావాలని శివజీవైక్య మఠాధిపతి యల్లప్పస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో శివజీవైక్య మఠాధిపతి యల్లప్ప స్వామి, హరిసింహానాయుడు, వైద్యంరామానాయుడు, బలిజశ్రీరాములు, రామక్రిష్ణ పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి పూర్వపు విద్యార్థి వితరణ

మహానంది, ఆగస్టు 24, ప్రభాతవార్తః



తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి చెందాలని పూర్వపు విద్యార్థి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఆత్మకూరు గ్రామానికి చెందిన పోలిశెట్టి శ్రీనివాసులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగారు. ప్రస్తుతం పదవి విరమణ చేసిన ఆయన తన తండ్రి పేరుమీద ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డికి రూ.5 వేల నగదును అందజేశారు. పూర్వపు విద్యార్థి ప్రస్తుత ఉపాధ్యాయులు దేవనాల శ్రీనివాసులు, కుంపటి రమణయ్య, సిఆర్పీ చిన్న తిమ్మయ్య ఉన్నారు.

# ఎరువుల దుకాణాలు, పరిశ్రమలు తనిఖీలు

ఆళ్లగడ్డ, ఆగస్టు 24, ప్రభాతవార్తః



ఉన్నతాధికారుల అదేశాల మేరకు గ్రామీణ సిఐ మురళీధర్‌రెడ్డి, పట్టణ సిఐ యుగంధర్ వ్యవసాయ అధికారి కిశోర్‌కుమార్‌రెడ్డిలు ఆదివారం ఆళ్లగడ్డ మండలంలో వ్యవసాయ ఎరువులకు సంబంధించిన హోల్‌సెల్ దుకాణాలు, గోడౌన్‌లను, ఇతర పరిశ్రమలను తనికీచేశారు. ఈసందర్భంగా వారు షాపుల యజమానులకు పలు సూచనలు అందజేశారు. అలాగే రైతులకు అందించాల్సిన ఎరువులు సకాలంలో నియమిత ధరలకే అందించాలన్నారు. వ్యవసాయ ఎరువులను విక్రయించినా, పక్కదారి పట్టించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పట్టణ ఎస్ఐ జయప్ప, పోలీస్ సిబ్బంది, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ దేశ వ్యాప్త దళితుల ఐక్యత రాజకీయ కుట్ర!

కర్నూల్ హాస్పిటల్, ఆగస్టు 24, ప్రభాతవార్త :



మిత్రులారా ఎస్సీ వర్గీకరణ ముసుగులో దేశవ్యాప్తంగా దళితుల ఐక్యత పై మోడీ, బిజెపి కుట్ర చేస్తూ ఉన్నారు. ఇందులో ప్రధాన భాగస్వామి చంద్రబాబు నాయుడు అన్న విషయాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తూ ఉన్నాను. మిత్రులారా ఎస్సీ వర్గీకరణకు మొదట పంజాబ్లో1975 లో కాంగ్రెస్ బీజం వేస్తే, దాన్ని ఈరోజు మోడీ దేశం మొత్తం చేశాడన్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను, ఎస్సీ రిజర్వేషన్ పేరుతో, మనకి పడేసేది ఎంగిలి వెతుకులే మిత్రులారా, ఎస్సీ రిజర్వేషన్ వల్ల సుమారుగా లబ్ధి పొందేది నలుగురు మాత్రమే వందలో! వందలో నలుగురికి ఇచ్చే ఈ రిజర్వేషన్ ని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ లిస్టులో ఉన్న 59 ఎస్సీ కులాలకు ఎలా సమంగా పంచుతారు? అలాగే మోడీ సార్ దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా సమంగా పంచుతారు. ఈ వర్గీకరణ ఈ దేశంలో ఉన్న సంపద విషయంలో అక్కర్లేదా, అలాగే భూములు, మోడీ, చంద్రబాబు క్యాబినెట్లో మంత్రి పదవులు, సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిలు నియామకాల్లో, అలాగే ఇండస్ట్రీస్లో వర్గీకరణ అక్కర్లేదా? కేవలం ఎస్సీలకు పడేసే ఎంగిలిమితికిల్లో నేనా వర్గీకర? దళితుల మేనమామ ముఖ్యంగా మాలల మేనమామ, ఎస్సీ వర్గీకరణ ముసుగులో, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని తొక్కేస్తూ ఉంటే కనీసం నోరు మెదపకపోవడం, తన స్టాండ్ తెలియజేయక పోవడం చాలా బాధాకరం, ఇకనైనా మాలలంతా, మన ఉనికి చాటేందుకు, రోడ్లపై కొచ్చి, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలి, లేకపోతే మాల సామాజిక వర్గం తెలుగు రాష్ట్రాల్లో పూర్తిగా కనుమరుగైపోయే ప్రమాదం ముందు మిత్రులారా! ఈ కార్యక్రమంలో మాల బాలముని, మునమ్మ, ధనుష్, గోవర్ధన్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ సభను జయప్రదం చేయండి

ఆదోని, ఆగస్టు 24, ప్రభాతవార్త :



ఈనెల 28న విజయవాడలో పిసిసి అధ్యక్షులు షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో జరుగు రాష్ట్ర మైనార్టీ సభను జయప్రదం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షుడు పి.అమన్ పత్రికా సమావేశంలో తెలపడం జరిగింది. వారు మాట్లాడుతూ మైనార్టీలు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా ఎదగాలని వారి కృషికి ప్రభుత్వాలు సహకరించాలని ఈ సందర్భంగా అన్నారు. విద్యాపరంగా మైనారిటీ విద్యార్థులు బడి దశలోనే ముగించి కూలి పనులకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం వేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం వారితో కలుస్తున్నారన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేయడం ఏకలక్ష్యంగా పెట్టుకొని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని అన్నారు. విజయవాడలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగు మైనార్టీ సభకు కర్నూలు జిల్లా నుంచి వేలాది మంది మైనారిటీ సోదరులంతా భారీగా తరలివచ్చి దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గం ఇంచార్జ్ రమేష్ యాదవ్, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఖాసీంవలి, ఆదోని పట్టణ అధ్యక్షుడు సాయినాథ్, మాజీ కౌన్సిలర్ దిలీప్ దోకా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ రావు, ఆదోని పట్టణ యువజన అధ్యక్షుడు వీరేష్, ఎన్ ఎస్ యువ్ ఐ రాష్ట్ర నాయకులు శ్రీనిత్ రాయల్, మాజీ జిల్లా మైనారిటీ అధ్యక్షులు నూర్ అహ్మద్, గుజరి నూర్, ఫరూక్ అహ్మద్, నిసార్ అహ్మద్, సయ్యద్ ఇర్ఫాన్,

# ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంకు అకౌంట్ ఉండటం ఉపయోగకరం

- పిడి పి వెంకటరమణయ్య

కర్నూలు విద్య, ఆగస్టు 24, ప్రభాతవార్తః




ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ ఉపాధి కూలీలకు భరోసా అని డ్వామా పీడీ పి వెంకటరమణయ్య తెలిపారు.శనివారం ఆయన కరెంట్‌షాక్ ప్రమాదంలో మృతిచెందిన ఉపాధి కూలీ రుద్రవరం మండలం రుద్రవరం అన్నలదాసు జనార్ధన్ కుటుంబ సభ్యులకు ఎయిర్‌టెల్ పేమెంట్స్ బ్యాంక్ సంస్థ ద్వారా రూ.2 లక్షల చెక్కును అందజేశారు. పీడీ మాట్లాడుతూ వలస ప్రభావిత ప్రాంతాల్లో ప్రతియేటా ఉపాధి పనులు కలి ్పస్తున్నామన్నారు. పనులుచేసే సమయంలో అనుకోకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున కూలీలు అన్నిరకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కూలీల భద్రతో కోసం ప్రభుత్వం కల్పించే భీమాతో పాటు ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్‌లో అకౌంట్ ఉంటే అదనంగా తక్షణ ప్రమాద భీమా రూ.2 లక్షలు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వేణు, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్ జోనల్ మేనేజర్ ఐత నవీన్‌శెట్టి, కర్నూలు జిల్లా మేనేజర్ షేక్ మహబూబ్ బాషా,ప్రమోటర్ శివమ్మతో పాటు బాధిత కుటుంబాలు పాల్గొన్నాయి.

# ఆత్మకూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా బలం బై నజీర్ అహ్మద్



**ఆత్మకూరు, ఆగస్టు 24, ప్రభాతవార్తః** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక టిడిపి పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకొని నేడు శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలోని మైనార్టీ సీనియర్ నాయకులు బలం బై నజీర్ అహ్మద్ ఆత్మకూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు పెద్ద ఎత్తున మైనార్టీ సోదరులు తరలి రానున్నారు ఈ సందర్భంగా రాజకీయంగా నియోజకవర్గంలో మైనార్టీలకు అన్ని విధాలుగా అండగా నిలిచిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో ముందుకు వెళ్తున్నామని వివరించారు కూటమి ప్రభుత్వంలో మైనార్టీల అభివృద్ధి సంక్షేమం రైతన్నల శ్రేయస్సు కోసం అన్ని విధాలుగా కృషి చేస్తానని నూతనంగా ఆత్మకూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు అధికారులకు టిడిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు

# మహానంది పుణ్యక్షేత్రం అద్భుత జల సంపదకు నిలయం

మహానంది, ఆగస్టు 24, ప్రభాతవార్తః

మహానంది పుణ్యక్షేత్రాల్లో బిగ్‌బాస్8 పార్టిసిపెంట్ ఆర్ జె శేఖర్ బాష పేర్కొన్నారు. ఆదివారం మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీకామేశ్వరీ సహిత మహనందీశ్వరస్వామివారిని దర్శించుకొని కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామివారి కింద నుంచి ప్రవహించే జల సంపద మహా అద్భుతం అన్నారు. స్వామివారిని దర్శించుకోవడం మంచి అనుభూతి ఇచ్చిందన్నారు.

# పెట్నికోటలో ఇద్దరిపై కేసు నమోదు

కొలిమిగుండ్ల, ఆగస్టు 24, ప్రభాతవార్తః

కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామంలో నారాబోయిన మధు మరియు మల్లిఖార్జున సంజన్న అను వ్యక్తుల మధ్య కలం స్థలం విషయంలో మనస్పర్థలుండి నారాబోయిన మధుపై నిన్నరాత్రి సమయంలో గోడవచేసి రాయితో కొట్టి రక్తగాయాలు కలుగజేశారని ఆదివారం కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో నారాబోయిన మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లిఖార్జున, సంజన్న అనే వ్యక్తులపై కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసులు తెలిపారు.

# కార్మికుల శ్రమను పెట్టుబడిదారులకు దోచిపెడుతున్న పాలకులు

**నందికొట్కూరు, ఆగష్టు 24, ప్రభాతవార్త :** ఉద్యోగ కార్మికులకు తక్కువ వేతన ం ఇచ్చి శ్రమ దోపిడి చేసి పాలకులు పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారని సిఐటియు నాయకులు విమర్శించారు. ఆదివారం స్తానిక జై కిసాన్ పార్కులో పట్టణ మూడవ మహాసభ ఉస్మాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం, వ్యకాస జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, సిఐటియు పట్టణ కార్యదర్శి టి.గోపాలకృష్ణ మాట్లాడుతు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా




అంగన్వాడీ, ఆశ,వివోఎల్ తదితర రంగాల్లో లక్షలాది మంది కార్మికులు అతి తక్కువ వేతనాలతో పని చేయించుకొని పాలక ప్రభుత్వాలు శ్రమ దోపిడితో పెట్టుబడిదారులకు అండగా నిలుస్తున్నాయని వారు ఆరోపించారు. కనీస వేతనం రూ.26 వేలు, ఈఎస్ఐ,పీఎఫ్,సౌకర్యం కల్పించాలని, చట్టంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదన్నారు. అనంతరం సిఐటియు నూతన కమిటీని అధ్యక్ష కార్యదర్శిలతో పాటు మరో 35 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి పి.పక్కీర్‌సాహెబ్, డివైఎఫ్ఐ కార్యదర్శి బాబు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వినాయకుడి విగ్రహం ఏర్పాటుతో సకలసౌబాగ్యాలు

**కోవెలకుంట్ల, ఆగష్టు 24, ప్రభాతవార్త :**



దేవుళ్లందరూ పూజించే అదిదేవుడైన వినాయకుడి విగ్రమాలు ఏర్పాటు చేసుకుని భక్తితో పూజలు చేస్తే సకల సౌబాగ్యాలు కలుగుతాయని జాతీయకాంగ్రెస్ పార్టి బనగానపల్లె ఇంచార్జి గూటం బాలుయాదవ్ అన్నారు. ఈనెల 27న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని కోవెలకుంట్ల మండలంలో ముందస్తు విగ్రహాలు చాలా వెలిశాయి అందులో బాగంగా జాతీయ కాంగ్రెస్ పార్టి బనగానపల్లె ఇంచార్జి అయిన బాలుయాదవ్ బారీ విగ్రహాన్ని సొంతముగా గాందీ నగరులోఏర్పాటు చేశారు. ఈవిగ్రహాలు చందాలుకు చాలా మంది అయన వద్దకు వచ్చిన అడిగిన వారందరికి ఇస్తునే అయన కూడా బారీ మొత్తంతో బారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు అదివారము కొత్తపేటనుండి బారీ విగ్రహాన్ని బారీ ఊరేగింపుతో మేళ తాళాలతో విగ్రహాన్ని కోవెలకుంట్లకు తెప్పించి కూర్చోబెట్టారు. ఈసందర్బముగా అయన మాట్లాడుతూ కలియుగములో ఎంత మంది దేవాతామూర్తులున్నా ముందుగా పూజించేది వినాయకుడినే అలాగే దేవుళ్లందరూ వినాయకుడికి పూజలు చేస్తారు అలాంటి అదిదేవుడైన వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేస్తే సకలసౌబాగ్యాలు కులుగుతాయని అయన చెప్పారు.

# సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

**ఆస్పరి, ఆగష్టు 24, ప్రభాతవార్త :**



సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రెడ్ సురవరం సుధాకర్‌రెడ్డి అకాల మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని పార్టీ మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుబూతిని తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు సురవరం సుధాకర్‌రెడ్డి ఎర్రజెండా ముద్దుబిడ్డ అని నమ్మిన సిద్దాంతానికి జీవితాంతం కట్టుబడిన వ్యక్తి, కర్నూలు జిల్లాలోని డోన్‌లో అసెంబ్లీకి పోటీ చేశారని ఆయనకు జిల్లాతో మంచి అనుభంధం ఉండేదన్నారు. విద్యార్థి యువజన ఉద్యమాల వ్యాప్తికి ఆయన విశేషంగా కృషిచేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతు, పాండు, పవన్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాల మండపాలకు ఫీజు మినహియింపు

**కోవెలకుంట్ల, ఆగష్టు 24, ప్రభాతవార్త :**



వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసుకునే మండపాలకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు మినహాయించిందని సిఐ హనుమంతునాయక్ చెప్పారు. అదివారము అయన విలేక్లరతో మాట్లాడుతూ గతంతో వినాయక మండపు ఏర్పాటుకు ఫీజు వసూలు చేసేదని అయితే ఈఏడాది ప్రభుత్వం తీసుకున్న నూతన వినముతోమండపాలకు ఎలాంటి పీజు లేదన్నారు. అన్ని కరెట్టుగా ఉండి అన్‌లైన్ గణేస్‌ఉత్స వాలు నేట్ అనే వెబ్‌లో దరఖాస్తు చేసుకుంటే అన్ని సక్రమంగా ఉంటే కంప్యుటరులోనే ఒకే తెస్తామన్నారు. దీనితో ఎవరైన అనుమతి పొంద వచ్చని చెప్పారు. అలాగే ఈసారి పండుగ 5 రోజులు ముందునుండే విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. నిమజ్జనము రోజు డిజేకు అనుమతి లేదని చెప్పారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తుగ్గలి, ఆగష్టు 24, ప్రభాతవార్త :**



తమతో పాటు చదువుకొని ఇటీవలె ఆనారోగ్యం మృతి చెందిన మిత్రుని కుటుంబానికి తమ వంతు సహాయంగా పూర్వపు విద్యార్థులు ఆర్థిక సహాయం అందజేశారు. జొన్నగిరి హైస్కూల్ పూర్వపు విద్యార్థి 10వ తరగతి 2007 సంవత్సరం బ్యాచ్ మదనంతపురం పక్కీరప్ప మృతి చెందడంతో మిత్ర బృందం రూ.36,500లు నగదు ఆర్థిక సహాయం మృతుని కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు సుధ, అంజి, సురేష్, లచ్చి, జయసుధ, చంద్ర, శ్రీను, అశోక్ పాల్గొన్నారు.

# దేవరగట్టులో ప్రత్యేక పూజలు

**హోళగుంద, ఆగష్టు 24, ప్రభాతవార్త :**



రాష్ట్రంలోని ఏంటో ప్రసిద్ధ కాంచిన శ్రీ మాల మల్లేశ్వర స్వామి దేవరగట్టు ఆలయంలో ఆదివారం సందర్బంగా శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ తదితర విశేష పూజలు నిర్వహించినట్లు అర్చకులు పంప స్వామి మహేష్ స్వామి తెలిపారు. వచ్చిన భక్తాదులు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ గిరి పైకెక్కారు ఆలయ కమిటీ తరఫున వచ్చిన భక్తులకు అన్నదాన్నం ఏర్పాటు చేశారు.

# రైల్వే వ్యాగన్ పనులు పూర్తిచేసి యువతకు ఉపాధి కల్పించాలి

**కర్నూలు విద్య, ఆగష్టు 24, ప్రభాతవార్తః**



కర్నూలు రైల్వే వ్యాగన్ పనులు పూర్తిచేసి యువతకు ఉపాధి కల్పించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న, జిల్లాకార్యదర్శి అబ్దుల్లాలు పేర్కొన్నారు. ఆదివారం డివైఎఫ్ఐ ముఖ్యకార్యకర్తల సమావేశం నగరంలోని జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన నిర్వహించారు ఈసందర్బంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామిలను విస్మరించిందని వారు విమర్శించారు. ప్రధానంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన సంవత ్సరం దాటినా ఓర్వకల్లు ఇండస్ట్రీయల్ ప్రారంభించలేదని, అదేవిధంగా కర్నూలు జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కును ఏర్పాటు చేసి నిరుద్యోగ యువకు ఉపాధి కల్పించాలని, పత్తికొండలో టమాట జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటుచేసి వలసలు అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్నరోజుల్లో ఈ సమస్యల పరిష్కారం కోసం యువతి యువకులను ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామనా ్నరు. జిల్లా ఉపాధ్యక్షులు శిరిష మైన ఉశేన్‌బాష, సహాయ కార్యదర్శులు బీసీ వీరేష్,ప్రకాష్, జిల్లా నాయకులు రాజు, సుకన్య, కిషన్‌రెడ్డి, అంజి పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**వెలుగోడు, ఆగష్టు 24, ప్రభాతవార్త :**



వెలుగోడు పట్టణంలో ఎంఎ క్లినిక్ సహకారంతో ఉదయానంద హాస్పిటల్స్ నంద్యాల వారి అధ్వర్యంలో అదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని ఎంఎ క్లినిక్ డాక్టర్ ఎం అఫ్రిద్ అన్నారు. ఈ శిబిరం ఉదయానంద అసుపత్రి 5 వార్షికోత్స వం పురస్కరించుకొని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ శిబిరానికి కార్డియాలనీ నిపుణులు డాక్టర్ రామేశ్వరరెడ్డి, అర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ ముఖేష్‌రెడ్డి, నోబుల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హసీనాలు రోగులను పరీక్షించారు. శిబిరానికి 448మంది రోగులను హాజరుకాక వారికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఈకో, మామోగ్రామ్, క్యాన్స ర స్రీన్కింగ్ వారికి సంబందించిన పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో కార్డియాక్ అంజియోగ్రంకు 15మంది, టీ యమ్‌టీ 20, కంటి కాంట్రాక్ట్ సర్జరీ 36, టీకేఆర్ మరియు తుంటి కాలు మార్పిడి 5 మంది, రొమ్ము క్యాన్సర్ సస్పెక్టెడ్ 2మందిని గుర్తించి రెఫరల్ చేయడం జరిగిందన్నారు. అలాగే రోగులకు ఉచిత మందులను పంపిణీ చేయడం జరిగింది. కార్డియాలనీ నిపుణులు డాక్టర్ రామేశ్వరరెడ్డిఉదయానంద అసుపత్రి 5 వార్షికోత్స వం పురస్కరించుకొని ఎంఎ క్లినిక్ డాక్టర్ అబ్దుల్ అఫ్రిద్ సహకారంతో క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ క్యాంపు భారీ సంఖ్య పలు రోగాలతో బాదపడుతున్న వారు హాజరై పలు పరీక్షలు చేయించుకొని వారి కావాల్సి న అందుబాటులో ఉన్న మందులను ఉచితంగా ఇవ్వడం జరిగిందన్నారు. జనరల్ మేనేజర్ మసూల్దార్ రెహమాన్, యూనిట్ ఇన్‌చార్జ్ ఓబుళపతి, ఎగ్జిక్యూటివ్ మధార్‌వలి, అశోక్, ప్రవీణ్‌కుమార్, 2డీ ఎకో అస్తమిస్ట్, మామోగ్రామ్ టెక్నిషీయన్ పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను సాంప్రదాయబద్దంగా చేసుకుందాం

**చాగలమర్రి, ఆగస్టు 24, ప్రభాతవార్త :**



వినాయకచవితి సందర్భంగా గణేష్ ఉత్స వాలను ప్రశాంతంగా సాంప్రదాయబద్దంగా చేసుకోవాలని విశ్వహిందూపరిషత్ ఆళ్లగడ్డ అధ్యక్షులు ఆవులవిజయభాస్కరరెడ్డి సూచించారు. ఆదివారం చాగలమర్రి పటణంలోని చెన్నకేశవస్వామి ఆలయంలో గణేష్ ఉత్స వ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్స వాల్లో ఈసారి స్వదేశీ నినాదంతో ముందుకెళ్తూ ప్రతి వినాయకమండపం వద్ద స్వదేశీవస్తువులను వినియోగించాలన్నారు. వివిధశాఖల అధికారుల సమన్వయంతో మండపాల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. విహెచ్‌పి నాయకులు పుల్లయ్య, తెళ్లనాగరాజు, విశ్వనాథం, కృష్ణమాచారి, చాగలమర్రి పట్టణ గణేష్ ఉత్స వకమిటీఅధ్యక్షులు గుత్తినరసింహులు, గంగులభాస్కర్, కామిశెట్టిమధు, పాల్గొన్నారు.

# శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగసు ్ట 24, ప్రభాతవార ్త :**



లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామి అమ్మవార్లకు పల్లకీ ఉత్స వం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకీ ఉత్స వం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించ బడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామి అమ్మవార్ల ఉత్స వమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన పోలీసు అధికారులు



**రుద్రవరం, ఆగష్టు 24, ప్రభాతవార్త :** రుద్రవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రుద్రవరంలో ఆదివారం ఆళ్లగడ్డ డిఎస్‌పి ప్రమోద్, రుద్రవరం ఎస్ఐ మహమ్మద్‌రఫీ, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. స్టాకును పరిశీలించి స్టాకు రిజిష్టర్, బిల్ బుక్‌లను సరిచూశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐలు రాంభూపాల్‌రెడ్డి, బాలన్న, మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాజు, విఆర్ఓ అంకాలు, తదితరులు పాల్గొన్నారు.

# కార్డన్ అండ్ సెర్చ్ ప్రోగ్రాం

**కోవెలకుంట్ల, ఆగస్టు 24,ప్రభాతవార్త**




ఈరోజు ఉదయాన్నే కోయిలకుంట్లలో అవుట్ కట్స్ జగనన్న కాలనీలో కోయిలకుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ పి హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో సంజాముల ఎస్సై రేవనూరు ఎస్సై కోయిలకుంట్ల ఎస్సై మరియు సిబ్బంది అందరూ కలిసి కార్డన్ అండ్ సెర్చ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా అక్కడ ప్రజలకు అవేర్నెస్ కల్పించడం జరిగింది ప్రస్తుతం జరిగే దొంగతనాల గురించి మరియు సైబర్ నేరాల గురించి మరియు శక్తి యాప్ గురించి డయల్ 112 గురించి అవగాహన కల్పించడం జరిగింది.

# స్వయంశక్తితో ఎదగాలి

**చాగలమర్రి, ఆగస్టు 24, ప్రభాతవార్త :**



ప్రతి ఒక్కరు ఉద్యోగ అవకాశాలపై ఆధారపడకుండ స్వయంశక్తితో ఎదగాలని సీనియర్ పాత్రికేయులు భాస్కర్‌రెడ్డి సూచించారు. చాగలమర్రి పట్టణం గుండా సాగే 40వ జాతీయరహదారి బైపాస్ రోడ్డు కూలూరు రస్తా సమీపంలో పాత్రికేయుడు బాలుడు, రమణయ్యలు ఏర్పాటుచేసిన ఆంధ్రసైస్ డాబా రెస్టారెంటును ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయంశక్తితో ఎదిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో బాబయ్య, కృష్ణారెడ్డి శ్రీనివాసరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సూర్య రవి, శివ, మాబు హుసేన్, శేఖర్,ప్రతాపరెడ్డి బాలబుజ్జి, మధు,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

**నంద్యాల టెక్కె, 24 ఆగస్టు, ప్రభాతవార్త:**



నంద్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల గాంధీచౌక్ సమీపంలోని నెరవాటి పాలి క్లీనిక్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు నెరవాటి వినోద్‌కుమార , అరుణకుమారి పర్యవేక్షణలో జరిగిన ఈవైద్యశిబిరంను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ నెరవాటి పాలీ క్లినిక్‌లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమని పేదలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో వైద్యులు సుమన్, ఫాతిమా, దివ్యతేజ, నటరాజ్, పద్మ ప్రియాంకలు రోగులను పరీక్షించి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే 150మందికి ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సోమేశుల నాగరాజు, తాతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, పట్టణ ప్రముఖులు నెరవాటి సత్యనారాయణ, రమేష్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సర్వసభ సమావేశములో పగిడాల అమన్

**ఎమ్మిగనూరు, ఆగష్టు 24, ప్రభాతవార్త :**



ఈనెల 28న విజయవాడలో ఆంధ్ర రత్న భవన్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీల సర్వసభ సమావేశం జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర నాయకులు పగిడాల అమాన్ తెలిపారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణంలో ముస్లింల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ వైస్ చైర్మన్ పగిడాల అమన్, ఎమ్మిగనూరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కాసిం వలి మాట్లాడుతూ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముస్లిం మైనార్టీ సోదరులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో మైనారిటీలు, ముస్లింలపై దాడులు అన్యాలను అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విళీగి జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, షబ్బీర్, నరసప్ప, రఫిక్, హాజరత్వలి, బాషా, సాహెల్, గపూర్ తదితరులు పాల్గొన్నారు

# నేడే మెగా రక్తదాన శిబిరం

**నందికొట్కూరు, ఆగష్టు 24, ప్రభాతవార్త :** ఈ నెల 25న విశ్వ బంధుత్వ దినోత్స వం శుభ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సమాజ సేవా విభాగం అధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తునట్లు వారు తెలిపారు. స్తానిక అల్వాల వేంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగే ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొని రక్తదానంతో మరోకరికి ప్రాణదాతలుగా నిలవాలని వారు కోరారు.

## భక్తుల రద్దితో.. శ్రీశైలక్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు24ప్రబాతవార్త**

అష్టధశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లంగ క్షేత్రమైన శ్రీశైల మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తులతో క్యూలైన్లన్ని పోటేత్తిపోయాయి.భక్తులతో శ్రీగిరి క్షేత్రమంతా జనసందోహంతో నిండుకుంది.భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలం తరలివచ్చారు. ఈక్రమం లోనే శ్రీశైలం రహాదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు.ఈ నేపధ్యాంలో ఆలయ పురవీధులన్ని భక్తుల సందడి నెలకొంది.ఈక్రమంలోనే ఆలయ క్యూలైన్‌లన్ని నిండిపోవడంతో మల్లన్న దర్శనం గంటల తరబడి భక్తులు వేచిఉంటున్నారు.ఎక్కడ చూసిన భక్తులు కిక్కిరిసిపోయారు.మల్లన్న దర్శనబాగ్యం కొరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అ సౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్య నిర్వహాణాధికారి యం.శ్రీనివాసరావు ఏర్పాట్లపై అదికారులను ఎప్పటికప్పుడు అడిగితెలుసుకుంటు సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.

## మట్టి వినాయకుని విగ్రహాలే పూజిద్దాం..

**: రాష్ట్ర మంత్రి టి.జి భరత్..మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన మంత్రి**

**కర్నూల్ హాస్పిటల్ ఆగస్టు 24 ప్రభాతవార్త :**

మట్టి వినాయకుని విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రజలను కోరారు. కర్నూలు నగరంలోని వెంకటేష్ థియేటర్ ప్రక్కనున్న పాత గోశాల వద్ద గాయత్రి గోసేవ సమితి ఆధ్వర్యంలో వేముల రమేష్ ఉచితంగా మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీంతో పాటు పాతబస్టాండులో వాసవీ ఏజెన్సీస్ యజమాని శేషఫణి మట్టి వినాయకుని విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో మంత్రి టి.జి భరత్ పాల్గొని ప్రజలకు విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కర్నూల్లో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయన్నారు. ప్రజలందరూ మట్టి విగ్రహాలు పూజిస్తే పర్యావరణానికి హాని కలగకుండా ఉంటుందన్నారు. తమ టీజీవీ సంస్థల తరఫున కర్నూలు నగరంలో మట్టి వినాయకుని విగ్రహాలే పూజించేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కుల, మతాలకు అతీతంగా కర్నూల్లో అన్ని పండుగలు ప్రజలందరూ సంతోషంగా జరుపుకుంటున్నట్లు ఆయన చెప్పారు.



# 10 గేట్లతో కొనసాగుతున్న.. నీటివిడుదల..!



**శ్రీశైలంప్రాజేక్టు,ఆగస్టు24, ప్రభాతావార్త :**

శ్రీశైలం జలశయం 10 రెడియల్ క్రస్టగేట్లతో నీటి విడుదల కొనసాగుతుంది.గంగమ్మ పరవళ్లు త్రోక్కుతుంది.జలశయం గేట్ల నుండి ఎగిసిపడుతూ బిరబిరా తిరుగుతూ ముందు కు దూసుకుపోతుంది.సాగిపోతూ కృష్ణమ్మ తన వంపుసోంపులతో పర్యాటకులను పలకరిస్తుంది.రివ్వున ఎగిసిపడుతున్న సుందర దృష్యంను యాత్రికులు తిలకిస్తు సందడి చెస్తున్నారు.అత్యదిక క్యూసేక్కుల బారిగా వరద నీరు సాగర్‌కు సాగిపోతుంది. శ్రీశైలం డ్యాంకు అత్యదిక క్యూసేక్కుల నీరు వచ్చిచేరడంతో జలశయం ఇంజనీర్లు నీటిని ఎప్పటికప్పుడు సాగనంపుతున్నారు.కేవలం గరిష్టస్థాయి నీటినిల్వలు మాత్రమే నిల్వ ఉంచుకుంటూ అదనపు నీటిని దిగువకు తరలిస్తున్నారు.ఈక్రమంలోనే శ్రీశైలం కుడి, ఎడమగట్టు రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి ముమ్మరంగా చేయడం జరుగుతుంది. గడచిన ఇరవై నాలుగు గంటల్లో కుడిగట్టు విధ్యుత్ కేంద్రంలో 13.180 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరిగింది.అదే విదంగా ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో 16.240 మిలియన్ యూనిట్ల ఉత్పత్తిని చేయడం జరిగింది.నీలం సాగర్ డ్యాంలో కృష్ణమ్మ ఉప్పోంగుతుంది.బారిగా వరద నీటితో జలకళను సంతరించుకుంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద నీటి ఉధృతి పెరగడంతో జలశయం 10 రెడియల్ క్రస్ట్‌గేట్ల స్పిల్‌వే గుండా 3,80,380 క్యూసెక్కుల నీటిని దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది.ఒకోక్క క్రస్ట్‌గేటును 16 అడుగుల ఎత్తుమేరకు తేరచి నీటిని విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా కుడిగట్టు జలవిధ్యుత్ కే ంద్రం నుండి విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 26,396 క్యూసేక్కుల నీరు,ఎడమగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి 35,315 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.జూరాల నుండి సాగివచ్చిన గంగమ్మ డ్యాంలో తోనికిసులాడుతుంది.ఎగువన ఉన్నా జూరాల స్పిల్‌వే ద్వారా 3,53,573 క్యూసెక్కుల నీరు,సుంకేసుల నుండి 17,874,హంద్రి నుండి 250 క్యూసెక్కుల నీరు,మొత్తం 4,65,420 క్యూసేక్కుల నీరు శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.ఈక్రమంలొనే శ్రీశైలం రిజర్వాయర్ నీటిమట్టం ఆదివారం సాయంత్రం 6గంటల సమయానికి 881.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 195.6605 టియంసిలుగా నమొదు అయింది.

## డిఎస్సీ నియామక ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

**- ఎస్ శ్యామ్యూల్ పాల్**

**కర్నూలు విద్య, ఆగష్టు 24, ప్రభాతవార్తః**

జిల్లా వ్యాప్తంగా డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు 2600 మంది ఉన్నారని నియామక ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జిల్లా విద్యాధికారి ఎస్ శ్యామ్యూల్ పాల్ అన్నారు. రాయలసీమ విశ్వవిద్యాలయంలోని డిఎస్సీ ధృవీకరణ పత్రాల కేంద్రాన్ని పరిశీలించి ఆయన విలేఖరులతో మాట్లాడారు. డిఎస్సీ నియామక ప్రక్రియలో భాగంగా సర్టిఫికెట్లు వెరిఫికేషన్‌కు సంబంధించి 54 బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇందుకోసం 250 మంది ఉపాధ్యాయు లను డిప్యూటేషన్‌పై నియమించామన్నారు. సర్టిఫికెట్ల పరిశీలన నిమిత్తం వచ్చే ఏ అభ్యర్థి ఇబ్బందులు పడకుండా హెల్ప్‌లైన్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ధృవీకరణ పత్రాల పరిశీలనకు జిల్లాలో మూడు కేంద్రాలను ఎంపిక చేశామని రాఘవేంద్ర బిఎడ్ కళాశాల, శ్రీనివాస బిఎడ్ కళాశాల, రాయలసీమ విశ్వవిద్యాలయం ఈ మూడు కేంద్రాల్లో సోమవారం ఉదయం 9 గంటల నుండి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభం అవుతుందన్నారు. అభ్యర్థులకు రూట్ మ్యాప్ ఏ సబ్జెక్టు అభ్యర్థులు ఎక్కడికి వెళ్లాలని ఏ కేంద్రాల్లో పరిశీలనకు తమ ధృవపత్రాలు సమర్పించాలనే వివరాలు వారి చరవాణికి ఇప్పటికే సందేశం పంపడం జరిగిందన్నారు. సకాలంలో వచ్చి విద్యాశాఖ సూచించిన అన్ని ధృవపత్రాలు గజిటెడ్ అఫీసర్ సంతకంతో మూడు సెట్లు సమర్పించాలన్నారు. డిఈవో పాటు మండల విద్యాధికారులు బోరెలి నాగరాజు, శ్రీధర్ బాబు, సిబ్బంది ఉన్నారు.



## అన్నా..చంద్రన్నా..
# ఉల్లికి.. గిట్టుబాటు ధరలు కల్పించండి

- ఎగుమతి చేసి అన్నదాతను ఆదుకోవాలి
- పంట పండినా.. ధరల్లేక ఆరుబయటే..
- కన్నీళ్లు పెట్టిస్తున్న ఉల్లి ధరలు







**కోడుమూరు, ఆగష్టు 24, ప్రభాతవార్త ః**

అన్నా.. చంద్రన్నా.. ఉల్లి పంటలకు కొండంతగా పెట్టుబడులు పెట్టాం .. దిగుబడులు సాధించాం.. కానీ మార్కెట్‌లో గోరంతగా కూడా ధరల్లేవని దీంతో తాము ఆరుగాలం కష్టించి పండించిన దిగుబడులను ఆరుబయట పారేసుకుంటున్నామని తాము కష్టించి పండించిన పంటలకు ధరలు కల్పించాలని ఉల్లి రైతులంతా కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అర్థిస్తున్నారు. ఎన్నో ఆశలతో పండించిన ఉల్లి పంటలకు ఆశించిన మేరకు ధరల్లేక పోవడంతో పెట్టిన పెట్టుబడులు రాక పోయినా కనీసం ఆ పంటలను మార్కెట్లలోకి తీసుకు వెళ్లేందుకు పెట్టిన ఖర్చులు కూడా రావడం లేదన్న వారి గోడును చూస్తే పలువురిని కలిచివేస్తుంది. తాము ఈ పంటలకు పెట్టిన బడులే గాక ఆ పంటను కోతలు కోసి వాటిని ఇంటికి తెచ్చుకునేందుకు కూడా .. ఎంతో ఖర్చు చేసుకున్నాం కానీ తమ పంటలను కొనేందుకు వ్యాపారులు ముందుకు రావడం లేదని ఉల్లి రైతులంతా గగ్గోలు పెడుతున్నారు. తాము పండించిన పంటలకు కనీసం క్వింటాళ్లకు రూ.500లకు ఇవ్వండని వ్యాపారుల కాళ్లవేల పడి అర్థించినా ఉల్లిని కొనేందుకు ముందుకు రావడం లేదని వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు ప్రతి ఏటా ఇదే మాదిరిగానే ధరలు పడిపోతే రాబోయే రోజుల్లో ఉల్లిని సాగు చేసుకోవడానికి జంకే పరిస్థితులు ఉన్నాయి. గత నాలుగేళ్ల నుంచి ఉల్లి పంటలపైనే ఆధారపడి వ్యవసాయం సాగిస్తున్న రైతులకు ఈ ఏడాది కూడా ఆశించిన ధరల్లేక పోవడంతో ఉల్లి రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది.

**వరి.. పత్తి పంటల్లాగే ఉల్లికి కూడా.. గిట్టుబాటు ధరలు కల్పించాలి ః**

వరి,పత్తి పంటలకిచ్చే గిట్టుబాటు ధరలతో పాటు ఉల్లి పంటల కూడా గిట్టుబాటు ధరలు కల్పించాలని ఉల్లి రైతులు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు. ఏటా ఉల్లి పంటలను పండిస్తూ వస్తున్నాం కానీ గత నాల్గేళ్లుగా ధరల్లేక ఏటా నష్టాల పాలవుతున్నామని కోడుమూరు మండలం వర్కూరు గ్రామ రైతులు చంద్రన్న,తలారి గోపాల్, రంగన్న, ధనుంజయ్య, లక్ష్మీదేవి,రాముడుల గోడులపై కన్నీటిని పెట్టిస్తున్నాయి. బావులు,బోర్ల కింద ఏటా ఉల్లి పంటలనే సాగు చేసుకుంటున్నాం.. ఈ పంటలకు భారీగా పెట్టుబడులు పెట్టుతున్నాం.. కానీ ఆశించిన ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేడు ఆ పంటలకు మార్కెట్లలో ధరల్లేకపోవడంతో పండించిన పంటలను ఆరుబయట పారుసుకుంటున్నామని వారి దీనావస్థను వ్యక్త పర్చడం శోచనీయం.

**ఉల్లి దిగుబడులకు ఎగుమతి చేసి ఆదుకోండి ః** ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు నేడు మార్కెట్‌లో ధరల్లేక అల్లాడి పోయే ఉల్లి రైతులను ఆదుకునేందుకు తక్షణమే కూటమి ప్రభుత్వం తమ దిగుబడులను ఎగుమతి చేసి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏటా పండిస్తున్న ఉల్లి పంటల వల్ల తామంతా చితికి పోయ్యామని, ఇప్పటికైనా ఉల్లి రైతుల గోడుపై స్పందించి ఆదుకోవాలన్నారు.

## ఫిట్ ఇండియా.. సండేస్ ఆన్ సైకిల్..!

**: జెండా ఊపి ప్రారంభించిన ... అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా**



**కర్నూలు ఆగస్టు 24 ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రతి ఒక్కరూ వ్యాయమాలు చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారి ఆదేశాలతో ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమం నిర్వహించిన పోలీసు అధికారులు. ప్రతి ఆదివారం పోలీసులు , ప్రజలు సైక్లింగ్‌ను అలవాటుగా చేసుకుని శారీరక దృఢత్వం , ఆరోగ్యాన్ని కాపాడుకునే విధంగా చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం. ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గారి ఆదేశాల మేరకు ఈరోజు కర్నూలు నగరంలోని కొండారెడ్డి బురుజు వద్ద "సండే ఆన్ సైకిల్" కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ ఆగష్టు 24 నుండి ప్రతి ఆదివారం పోలీసులు , ప్రజలు సైక్లింగ్ లో పాల్గొనే విధంగా చేయడమే ఈ కార్యక్రమమన్నారు. వాహన కాలుష్యాన్ని తగ్గించడం పర్యావరణ స్థిరత్వానికి దోహదపడటం ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామానికి కొంత సమయం కేటాయించాలని, అది వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబానికి మేలు చేస్తుందన్నారు. ఆధునిక జీవనశైలిలో ద్విచక్ర వాహనాలు, కార్లలో ప్రయాణించడం ఒక అలవాటుగా మారిందన్నారు. సైక్లింగ్ ద్వారా పర్యావరణానికి హాని కలగదన్నారు. వ్యాయమాల ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయం గేట్ ముందు ( కొండారెడ్డి బురుజు) నుండి ప్రారంభమై ఓల్డ్ కంట్రోల్ రూమ్, కిడ్స్ వరల్డ్ మీదుగా రాజ్ విహార్ కు , అక్కడి నుండి తిరిగి జిల్లా పోలీసు కార్యాలయం కు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలతో పాటు ఎఆర్ డిఎస్పీ భాస్కర్ రావు, కర్నూలు రెండవ పట్టణ సిఐ నాగరాజా రావు, ఆర్ ఐలు నారాయణ, సోమశేఖర్ నాయక్ , ఆర్ ఎస్సైలు, పోలీసు సిబ్బంది, యువ విద్యార్థులు పాల్గొన్నారు.






## నేడు మార్కెట్‌యార్డులో..
## సింగిల్ విండో, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రమాణ స్వీకరణ

: ముఖ్య అతిధుగా హాజరవుతున్న ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి
: అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో రైతన్నలకు పెద్దపీఠ
: వరుసగా 3వసారి రేగడగూడురు గ్రామానికి వరించిన మార్కెట్‌యార్డు చైర్మన్ పీఠం
: నూతనంగా ఎంపికైన కమిటీల అధ్యక్షులు, డైరెక్టరులతో ప్రమాణస్వీకరానికి రంగం సిద్ధం







**ఆత్మకూరు, ఆగష్టు24, ప్రభాతవార్త:**

రాజకీయంలో వెన్నంటిగా నడిచి నేడు నమ్ముకున్న నాయకులకు, కార్యకర్తలకు అండగా నిలిచి వెన్నంటిగా నడిచిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకోని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశీస్సులతో మార్కెట్‌యార్డు చైర్మన్‌గా వెలుగోడు మండలం రేగడగూడురు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు వంగాల కృష్ణారెడ్డికి చైర్మన్ పీఠంవరించింది. వరుసుగా 3వ సారి రేగడ గూడురు గ్రామానికి మారె ్కట్‌యార్డు చైర్మన్ పీఠం దక్కింది. మైనార్టీలలో బుడ్డా కుటుంబంతో కలసి రాజకీయం చేసి ఎంఎల్ఏ గెలుపుకు కృషి చేసి పార్టీలో తనదైన శైలిలో రాజకీయాలు కొనసాగించినఆత్మకూరు షాబుద్దీన్‌కు సింగిల్ విండో చైర్మన్‌గా ఆత్మకూరు వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా నేడు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడి ్డ ఆధ్వర్యంలో నూతనంగా ఎంపికైన చైర్మన్‌లు, డైరెక్టర్లు, ప్రమాణ స్వీకారం చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్దం చేసుకున్నారు. నేడు ఆత్మకూరు పట్టణంలో జరగబోయో ప్రమాణస్వీకార మహోత్స వ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ రైతన్నల అభివృద్ధి, సంక్షేమంపై నియోజకవర్గ స్థాయిలో పెద్దఎత్తున్న కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీశైలం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి హాజరవుతు న్నారు. రైతులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున్న తరలి వచ్చి ఈ కార్యక్రమం విజయవంతం చేసే విదంగా ముందుకు వెళ్తూన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1100**

**నంద్యాల టెక్కె, 24 ఆగస్టు, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. 25వ తేది సోమవారం ఉదయం 9.30గంటల నుండి నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో అర్జీదారుల నుండి విజ్ఞప్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చని దరఖాస్తు పరిష్కారం కాకున్నా, ఏదశలో ఉందన్న సమాచారాన్ని ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చని లేదా 1100 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించి తెలుసుకోవచ్చన్నారు.




